## నిర్మాతలు

| | |
|---|---|
| నిర్మాతలు: | భరణీ పిక్చర్సు, మద్రాస |
| దర్శకత్వము, కూర్పు : | రామక్రిష్ణ |
| ఛాయాగ్రహణ దర్శకుడు : | బి. యస్. రంగా |
| శబ్దగ్రహణ దర్శకుడు : | వి. శ్రీనివాసరాఘవన్ |
| రచన : | సముద్రాల రాఘవాచార్య |
| సంగీతదర్శకుడు : | సి. ఆర్. సుబ్బరామన్ |
| నృత్యదర్శకుడు : | వేదాంతం రాఘవయ్య |
| అలంకరణ : | హరిపాదచంద్ర – మంగయ్య |
| శిల్పము : | గోడగాంకరు |
| | K. నాగేశ్వరరావు |

స్టుడియో: వాహినీస్టుడియోస్
స్టార్ కంబైన్సు



Kanthi Printing Press, Vijayawada.






## ★ నటీ నటులు ★

| | |
|---|---|
| పి. భానుమతి: | లైలా |
| ఎ. నాగేశ్వరరావు: | ఖయస్, మజ్ను |
| సి. యస్. ఆర్. ఆంజనేయులు: | ఇరాక్ ప్రభువు |
| శివరావు: | అన్వార్ |
| యమ్. క్రిష్ణమూర్తి: | అమీర్ సర్వార్ |
| అరణి సత్యనారాయణ: | అమీర్ ఉమ్రీ |
| హేమలతా దేవి: | బేగం సర్వారి |
| శ్రీరంజని (జూనియర్) | జరీనా |
| సురభి బాలసరస్వతి: | జోరా |
| విమలదేవి: | జుగ్ను |
| సీతారాం: | మాల్వీ |
| అన్నపూర్ణాదేవి: | మాల్వీభార్య |
| చి॥ చిట్టిబాబు: | చిన్న ఖయస్ |
| బేబి క్రిష్ణవేణి: | చిన్న లైలా |
| నృత్యము: | లలితా & పద్మిని |

★

## లైలా - మజ్ను

కథాసంగ్రహము

లోకప్రసిద్ధమైన ప్రేమ గాథలలో లైలా మజ్నూల కథ అత్యుత్తమము. లైలా అమీర్ సర్వార్ కూతురు, ఖైస్ అమీర్ ఉమ్రీ కొడుకు. సర్వారూ ఉమ్రీ ప్రాణస్నేహితులు. ఉమ్రీ పరగణాలోనే సర్వార్ ఉంటున్నాడు.

లైలా, ఖైస్ ఒక్కచోట జన్మించారు. ఒక్కబళ్లో చదువుకున్నారు. ఒక్కటే మనసూ. ఒక్కటే ఊహా. వారి వయస్సుతోపాటే వారి ప్రేమకూడా వర్ధిల్లింది. ఒకరినివిడిచి ఒకరు ఒక్కక్షణం కూడా వుండలేరు. వారి జీవితమూ, లోకమూ, ప్రేమే!

లైలాతండ్రికి విచ్చలవిడి నచ్చలేదు. తన కూతురును అదుపులో పెట్టి, కొడుకును మందలించుకోమని ఉమ్రీని హెచ్చరించాడు. అతని సమాధానాలు రుచించలేదు. స్నేహితులమధ్య పగలూ, పొగలూ చెలరేగినయ్! ఛరిత్రిమని—లైలాతో—తన పరిజనంతో ఆవూరు విడచి మక్కాకు వెళ్లిపోయినాడు. లైలాను విడచి ఖైస్ ఉంటాడా? వెనకాలే ఆతడూ పయనమైనాడు.

మక్కాలో, లైలామనసు మార్చటానికి తండ్రి యెన్నోమార్గాల ప్రయత్నించాడు. మగని మనసు మార్చటానికి లైలాతల్లి యెంతో శ్రమ పడింది. కాని మారలేదు. ప్రేమమూర్తి లైలా శోకమూర్తి అయింది. అహోరాత్రాలూ అన్నపానాలు మాని ప్రియుని దర్శనంకోసం తెన్నులు చూసింది.

ఒకనాడు సర్వార్ మహల్లో లైలా చేతిమీదుగా దానాలు పుచ్చుకోవటానికివస్తున్న ఫకీర్ల వెనుక ఖైస్ కూడా మహల్లో ప్రవేశించాడు—భిక్షాపాత్రితో, కన్నులు కన్నులూ కలుసుకున్నయ్. మనస్సులుపొంగి కట్టలు తెంచుకున్నయ్! ఒక్కమాటయినా—పలికారో—లేదో—చెలికత్తె తలుపు మూసివేసింది. ఖైస్ భిక్షాపాత్రి నేలజారి అతని హృదయంలాగే పగిలి ముక్కలైపోయింది. కన్నీరై ఖైస్ వెళ్లిపోయినాడు.

1-10-1949




## ★ నటీనటులు ★

| | | |
|---|---|---|
| పి. భానుమతి : | — | లైలా |
| ఎ. నాగేశ్వరరావు : | — | ఖయస్, మజ్ను |
| సి. యస్. ఆర్. ఆంజనేయులు : | — | ఇరాక్ ప్రభువు |
| శివరావు : | — | అన్వార్ |
| యమ్. క్రిష్ణమూర్తి : | — | అమీర్ సర్వార్ |
| ఆరణి సత్యనారాయణ : | — | అమీర్ ఉమ్రీ |
| హేమలతాదేవి : | — | బేగం సర్వారి |
| శ్రీరంజని (జూనియర్) | — | జరీనా |
| సురభి బాలసరస్వతి : | — | జోరా |
| విమలాదేవి : | — | జుగ్ను |
| సీతారాం : | — | మౌల్వీ |
| అన్నపూర్ణాదేవి : | — | మౌల్వీభార్య |
| చి॥ చిట్టిబాబు : | — | చిన్న ఖయస్ |
| బేబి క్రిష్ణవేణి : | — | చిన్న లైలా |
| నృత్యము : | — | లలితా & పద్మిని |

तुलसीरामजी

# లైలా - మజ్ను ★

## కథాసంగ్రహము

లోకప్రసిద్ధమైన ప్రేమగాథలలో లైలా మజ్నూల కథ అత్యుత్తమము. లైలా అమీర్ సర్వార్ కూతురు. ఖైస్ అమీర్ ఉమ్రీ కొడుకు. సర్వారూ ఉమ్రీ ప్రాణస్నేహితులు. ఉమ్రీ పరగణాలోనే సర్వార్ ఉంటున్నాడు.

లైలా, ఖైస్ ఒక్కచోట జన్మించారు. ఒక్కబళ్లో చదువుకున్నారు. ఒక్కటే మనసూ. ఒక్కటే ఊహ. వారి వయస్సుతోపాటే వారి ప్రేమకూడా వర్ధిల్లింది. ఒకరినివిడిచి ఒకరు ఒక్కక్షణం కూడా వుండలేరు. వారి జీవితమూ, లోకమూ, ప్రేమే!

లైలాతండ్రికీ విచ్చలవిడి నచ్చలేదు. తన కూతురును అదుపులో పెట్టి, కొడుకును మందలించుకోమని; ఉమ్రీని హెచ్చరించాడు. అతని సమాధానాలు రుచించలేదు. స్నేహితులమధ్య పగలూ, పొగలూ చెలరేగినయ్! ఛర్రుమని—లైలాతో—తన పరిజనంతో ఆవూరు విడచి మక్కాకు వెళ్లిపోయినాడు. లైలాను విడచి ఖైస్ ఉంటాడా? వెనకాలే అతడూ పయనమైనాడు.

మక్కాలో, లైలామనసు మార్చటానికి తండ్రి యెన్నోమార్గాల ప్రయత్నించాడు. మగని మనసు మార్చటానికి లైలాతల్లి యెంతో శ్రమపడింది. కాని మారలేదు. ప్రేమమూర్తి లైలా శోకమూర్తి అయింది. అహోరాత్రాలూ అన్నపానాలు మాని, ప్రియుని దర్శనంకోసం తెన్నులు చూసింది.

ఒకనాడు సర్వార్ మహల్లో లైలా చేతిమీదుగా దానాలు పుచ్చుకోవటానికివస్తున్న ఫకీర్ల వెనుక ఖైస్ కూడా మహల్లో ప్రవేశించాడు—భిక్షాపాత్రతో. కన్నులు కన్నులూ కలుసుకున్నయ్. మనస్సులుపొంగి కట్టలు తెంచుకున్నయ్! ఒక్కమాటయినా—పలికారో—లేదో—చెలికత్తె తలుపు మూసివేసింది. ఖైస్ భిక్షాపాత్ర నేలజారి అతని హృదయంలాగే పగిలి ముక్కలైపోయింది. కన్నీరై ఖైస్ వెళ్లిపోయినాడు.

ఒకచోటఉండి, చూడకుండా ఉండగలరా! ఖైస్ మారు వేషంతో మహల్లో ప్రవేశించి చెలికత్తెతో రాయభారం చేశాడు. మరునాడురాత్రి—తోటలో సమావేశం. మనసువిప్పి మాట్లాడుకొన్నారు. గుండెలు చల్లబడినయ్. కాని - కోరికలో! ఉరుకులూ - పరుగులూ - ఉండనిస్తవా ఒకచోట - ఛాటుగా—

సర్వార్ ఇంటలేనివేళ—మళ్ళీ ఖైస్ మహల్లో ప్రవేశించాడు, లైలా దర్శనానికి. లైలా వెంటనేవెళ్ళమని బ్రతిమాలుతూనే ఉంది. అంతలోనే సర్వార్ ఉన్నట్టుండి ఊడిపడ్డాడు. ఖైస్ చెంపలు వాచిపోయినయ్—ప్రాణాలతో నెట్టివేశారు.

ఇక లైలానుచూసే అవకాశంకూడా లేదు ఖైస్‌కు. వెర్రివాడై వీధులవెంట—"లైలా! - లైలా!" అని అరుస్తూ తిరుగుతున్నాడు. అల్లరిమూకలు అతన్ని వెర్రివాడిక్రిందకట్టి రాళ్లురువ్వి రెచ్చగొడుతున్నారు. అతడు నిజంగా "లైలాకొ మజ్నూ."

నగరం నడివీధుల్లో ఆక్రందించే ఖైస్—అంతఃపురం కిటికీకమ్మల చాటు లైలా—దొంగిలించుకునే కంటిచూపుకే వారి ప్రేమఫలం. వారి ప్రేమ తపస్సు!

ఇంతలో ఇరాక్ షహజాదా ఆ నగరానికి విజయం చేశాడు. అన్వార్ అనే స్వార్థపరుడు ఆప్రభువుకు తోడైనాడు. వీధిలో వస్తూ, ప్రభువు ఖైస్‌నుచూచి అన్వార్ వల్ల ఆకథ తెలుసుకొన్నాడు. ప్రభువులచిత్తం ఊరుకుంటుందా! మగవాణ్ని పిచ్చెత్తించగల ఆ పిల్లదాన్ని కన్నారా చూసితీరాలి! అన్వార్ కుర్రకుంకలను జమచేసి—సర్వార్ మహలుప్రక్కన ఖైస్ వస్తున్నట్లు కేకలు వేయించాడు. లైలాకు ఈ నాటకం ఏం తెల్సు? మామూలుగా కిటికీ తెరచి చూచింది. మెరుపల్లే మాయమైంది. ఆ మెరుపు చాలదూ! షాజాదా ముగ్ధుడైనాడు. ఆ అందం, ఆలావణ్యం, తనదికావాలి! అన్వార్‌ను బలవంతపెట్టాడు.





కర్రు - నాగటిసందులోపడ్డాడు అన్వార్! ఎన్నివిధాలనోప్రభువులపంతంమాన్పించాలని చూశాడు. తప్పలేదు. తన వలపుకత్తె - లైలా చెలికత్తె - జోరాసాయంకోరాడు. ఆమె నిరాకరించింది. ఏమిటి చెప్పడం! - ఖైస్‌నే చూపిస్తే మనస్సు మార్చుకుంటాడేమో—అది చేసినా మానలేదు. లైలాతో పెళ్ళి కుదర్చకపోతేతలతీస్తానన్నాడు. బంగారంకురిపించాడు ఆశ గెల్చింది. సరేనన్నాడు రాయబారానికి.

ఉమ్రీ, కొడుకు దురవస్థచూసి, గత్యంతరంలేక సర్వార్‌ను. ఆశ్రయించి పుత్రభిక్ష వేడుకొన్నాడు. నీకొడుకు పిచ్చివాడుకాదని నిరూపిస్తే—తనకూతుర్నిస్తానన్నాడు సర్వార్! అంతా సంతోషించారు. పెద్దల సముఖంలో పరీక్షజరిగింది. నిజానికిఖైస్ పిచ్చివాడైతేగా? మంచివాడేనన్నారు. పెళ్ళిసంబంధం ఖరారు కాబోతున్నది. అంతలోఅన్వార్ కానుకలతో వచ్చి, షాజాదా, సర్వార్ అల్లుడు కాదల్చుకొన్నాడని చెప్పాడు.

అగ్నిపర్వతం బ్రద్దలైంది. లోపలలైలా—మహలులో ఖైస్—కేకలు! సర్వార్‌మతి మారిపోయింది. కడుపు మండింది. నిష్కారణమైన నింద, నాపిల్లను ఇవ్వనని తరుమకొట్టేశాడు ఖైస్‌ను. ఈపెళ్ళి నాకువద్దని లైలా ఎదిరించింది. ఖైస్ దేవిడీముందు—మాజీవితం నాశనం చెయ్యొద్దని తల బ్రద్దలు కొట్టుకుంటున్నాడు. ఉమ్రీ - ఈఅవమానం భరించలేక నీఖర్మము నీదని విడిచి వెళ్ళిపోయినాడు.

ఒకరియేడుపు - ఒకరినవ్వు! లైలాను వెంటదీసుకొని షాజాదా ఇరాక్‌కు పయినమైనాడు. అమాయకురాలు లైలా, బలానికి-పంతాలకు బానిసయై వెళ్ళిపోయింది. ఆమె హృదయంమాత్రం ఖైస్‌దే! ఆదృశ్యం కన్నారాచూచిన ఖైస్ కన్నీటితో సాగనంపాడు. తనకు సుఖంలేనే లేదు. ఆమెఐనా సుఖంగా ఉంటేచాలు. ఆమెస్మృతే తనకుచాలునని మనసు కుదటబపరచుకున్నాడు ఖైస్. అతని బ్రతుకు ఎడారిలో—ప్రేమయెడారే—



ఎడారిలో ప్రయాణంసాగించి లైలా ఇరాక్ చేరింది. షాజాదా ప్రాసాదానికిరాణినిచేసినా - ఆమహల్లో ఆమె ఖైదీయే. వేద నామూర్తియే!

ఇరాక్ ప్రభువు లైలాను తీసుకురావడం ఆతన్ని వలచిన జరీనాకు ఇష్టమవుతుందా? జరీనా లైలాను కల్సుకుని నిష్టూరాలు పలికింది. నిజం తెల్సుకున్నప్పుడు నీరైపోయింది. తనవలె లైలా కూడా భగ్నహృదయ. లైలాను బలవంత పెట్టవద్దనీ,నీకు దక్కదనీ-విడిచిపుచ్చమనీ ప్రభువుకు నచ్చచెప్పింది. వింటారా ప్రభువులు - ఐశ్వర్యానికి లొంగనిఆడదిలేదని వారి అహంకారం!


షాజాదా వైభవసర్వస్వం లైలాముందు వ్యర్థమైంది. స్వార్థం కోసమైనా లైలాకు వత్తాసిచ్చిన జరీనా జీవితంకూడా వ్యర్థమైంది. అహోరాత్రాలు లైలా తన ఖైస్‌కోసం పలవరిస్తూ చందమామతో రాయబారాలు పంపుతోంది. ప్రభువు, పట్టలేక ఒకనాడు తేల్చమని నిర్బంధించాడు! జవాబేముంది! 'నన్ను ముక్కలుచేసి నీకసితీర్చుకో - కాని నేను నీదాన్నికాను!' ప్రతిమాలింది. కాళ్లావేళ్లా పడ్డది. ప్రభువు ఆమె మనోనిశ్చయానికి ఆశ్చర్యపోయినాడు. పవిత్రప్రేమకు ముగ్ధుడైనాడు. లైలా—ఇక ప్రియురాలుకాదు. సోదరి. ఆమాటే అన్నాడు. లైలా నివ్వెరపోయింది. రాజలాంఛనాలతో ఖైస్‌వద్దకు సాగనంపినాడు.

లైలా ఎంతో ఆనందంతో బయలుదేరింది. ఆమెకోసం—ఆమె రూపులు కట్టుకుంటూ ఖైస్ యెడారిలో తిరుగుతున్నాడు. ఎట్టకేలకు వాళ్లిద్దరూ కల్సుకున్నారు—నిర్మలప్రేమ యెన్నడూ వ్యర్థంకాదు. ఈలోకంలో కాకపోతే—అమరలోకంలో ఫలిస్తుంది.

ఆ దంపతులు ఈ నాటికీ యువకులకు

ఆదర్శ ప్రేమమూర్తులే!

లైలామజ్ను




## పాటలు

**చిన్నలైలా-ఖైస్ :—**

ఘంటసాల, ...

నీవేనే నా చదువూ మాల్వినీవేనె లైలా ॥
తీవెలుతీర్చే ఒరవడిలో కోయిల నేర్పే పాటలూ
మన మనసేలే కలలూ ఆ బడిలో లేవే—రావే ॥
బడిలేదు మనకు ఎడబాటేలేదూ
మన ఆటపాటలింతే ఏనాటికేను నీవంతే ॥
మున్నెవరూ విని ఎరుగని పాటా వినిపించేనే నీ సరసా ॥
పులకించీ నీసరసనా నటియించేనోయ్ ఆవరుసా ॥

**లైలా-ఖైస్ :—** (1)

హాయీ - హాయీ ఈ జీవితమే హాయీ
అంతు తెలియనీ యీ యనుభవమే హాయీ ॥
పూచినా పూలతీవై విరబూచినా వెన్నెలై
పలువన్నె చిన్నెలా
వెలయు యీ ప్రేమజీవితమే హాయీ ॥
పలుకవే నా జీవసితారా మరోసారి ఆ పలుకే
మనమే జగతికి నవ్యదివాళీ
ప్రేమకు మనమె నివాళీ - హాయీ



(2) **2. లైలా–ఖైస్ :—** ఘంటసాల, భానుమతి

ఖై॥ రావో – నను మరచితివో రావో – చెలి నను మరచితివో
కనులైన కానలేని కటిక చీకటేనే – లైలా॥

లై॥ రాలేనో ప్రియతమా పిలువలేను – పలుకలేను
కదలరాని బందీరా – నీ – లైలా
ఏలో – జగమెల్ల పగబూనెరా॥

ఖై॥ నిలువలేను ఒంటరిగా బ్రతుకె బరువుగా
తరముగాని దిగులుగా – లైలా॥

లై॥ పవలు రేలు – వరదవారు కలల బరువుతో
కలగి మాసిపోవునా – లైలా॥

**3. లైలా–ఖైస్ :—**

ఘం, భానుమతి (3)

విరితావుల లీలా మనా జాలినా చాలుగా నీవే నేనుగా॥
జీవనరాజ్యము నేలే – రాజువునీవే జగజగాల సొగసు నీవే
నీపదసీమే – నా కాపురమోయీ॥

ఖై॥ నన్నూ నా మనసేలే – మోహిని నీవే లే
నవజీవన వాహినివే వన్నెలమైనా! – నా వన్నెలమైనా!

లై॥ ఈ సుఖలీలా – మనదే – లేదిక ఎడబాటే
జాబిలిలేనీ చకోరీ జీవము నిలిపేనా
నినువినా లైల మనజాలునా
జీవము నీవే – నా దైవము నీవే॥



ఖై॥ మలగిపోని నా ప్రేమా చెలియా మరగనే నిన్నే
కలకాలమిలే సాటిలేనీ
తనివోనీ ప్రేమతో మ్రోయగ జగమే
ఈమాయని గాథా ఈ తీయని బాధా



**4. లైలా :—**

నినుబాసి పోవుదానా కొనుమా సలాము ఖైస్!
ఈ చోట విడని జోడై నడయాడి పాడినాము
ఎడబాటులేని మనకూ నేడీ విఘాతమాయే॥

ననుబాసి నిముసమైనా మనలేని నాదు ప్రియుడు
నాజాడ తెలియగోరీ అడిగేనో మిమ్ముచేరీ
ఏదారిలేక లైలా నినుబాసి పోయెననరే॥

నారాజు సెలవు వేడే తడవైన లేదు పవనా
ఏనాటికైనా లైలా నీదే సటన్నదనుమా॥

**5. అన్వార్ :—**

ఆయీాయే! ఆయీాయే! ఆయీాయే!
అస్సలాం అలేకుం–అంతా బాగున్నారా
కళ్ళప్పగించి చూస్తారేం నేనే భాయీ సాబ్॥
ఆయీాయే ఆయీాయే మనిషైతే బ్రతికుంటే
కళ్ళూ చెవులూ రెండూవుంటే
మన్నెరుగనివారే లేర్
ఈ వేషాలకు మనదే పేర్! ఊళ్ళో మనపేరస్వార్!
వినోదాలా జాగీర్దార్ ఆయీాయే – ఆయీాయే॥

ఆ నేవాలో – జా నేవాలో
ఖుషామత్ – చాహనేవాలో ఆయీాయే – ఆయీాయే.

మజామిలేంగా – మజామిలేంగా
తినిపిస్తాం – రుచి చూపిస్తాం ఆయీాయే – ఆయీాయే
ఊపర్ అల్లా హై – వహ్వా – వహ్వా
నీచే జమీన్ హై – ఠీక్ హై
బీచ్ మే మనం హై – ఠీక్ హై ఠీక్ హై.



ఏదునియా ఎక్ దిన్ కామనమంతా మర్జానా
మర్నేతక్ హస్ తే హస్ తే జీనా
తికానా - ఖానా - ఔర్ గానా
మజామిలేంగా - మజామిలేంగా

తినిపిస్తాం - రుచి చూపిస్తాం
ఆనేవాలో - జానేవాలో
ఖుషామత్ చాహ్ నేవాలో
మజామిలేంగా - మజామిలేంగా ఆయీరే - ఆయీరే.

6. బృంధు :—

ఈనాటీ మాపాటా ప్రేమించే జవ్వనులా
మనసుకదిపే ఆటా - సయ్యాటా
ఆనందముపొంగారా-ఈ ఆటా పాటలా మా చెలితో వేడుకమీరా
చేరీ మజాగా ఆడేఆటా - సయ్యాటా ॥ఈ॥
ఏరారాజున కీచెలీ - రాణీయయ్యేనో
రారాణీ అయిననాడూ - పలుకైనా పలుకదేమో
మాతో మాటాడదు పోనీ -
మోమైనా కనేనా మామోమే చూచేనా ॥ఈ॥
ఔనౌనులే - ఈతీరు మగువలే
ప్రియుజేరి వలపులెన్నో చూపేరులే ॥ఈ॥
ప్రేమించీ కుమిలే బడాదాడీ సర్దారూ
ఎన్నెన్నో దర్జాలా - వెలిగేటీ షహజాదా
పడుపాటే ఈ పాటే - సయ్యాటా ॥ఈ॥

7. ఫకీర్లు :— ఘంటసాల, సుశీల, లక్ష్మణమూర్తి

మనుచుగాతా - ఖుదా తోడై నిలుచుగాతా - నిరతమూ ॥నిను॥
కనికరించే దైవమే మనపైని జాలి మానునా
బ్రతుకుపైనా - నిరాశా పడనేల ఏల ప్రయాసా
విడువనేల భరోసా ॥మ॥

ధైర్యమూనీ - నిలుతువేనీ జయము నీదేగా
వీడినా వెనుకాడినా వెనుచీకటేగా జగానా
చీకటే యీ జగానా
ఖై॥ బ్రతుకలేనే నినూబాసీ ప్రేయసీ
ప్రేమభిక్షు ప్రసాదించీ
కావరావే బిరానా కానవే కనికరానా

8. ఖైస్ :— (4) ఘంటసాల

జీవన మధుభాండమే పగిలె తునాతునకలై
మరువరాని గురుతుగా మిగిలె శిథిల శకలమే
ముగిసెనా నాగాధా - మనప్రేమకధా
జీవన మధుభాండమే పగిలె తునాతునకలై
మరువరాని గురుతుగా మిగిలె శిథిల శకలమే ॥ముగి॥
కనులకు కునుకేరాదూ బెదరినమది కుదురుకోదు
మందులేని వ్యాధిగా మరణమే - శరణముగా ॥ముగి॥

9. నృత్యగీతం :—

నినుగని మనసున - ఎన్నరాని చిన్నెలెన్నో
వెలసెర-ఓ-షహజదా
జిలిబిలి తలపులు - పూచి నను వేచెనుర ఓ - షహజదా
నిన్నే వలచీ - నిలచెరా
దయా - తలచీ - పిలువరా
ఓ - కనుల కనరారా - వయసుదాననుర
వినర - కొనర - వరాలరాజ రార -
ఓ షహజదా ॥నిను॥

10. లైలా :—



ప్రేమే నేరమూనామాపై యీ పగేలా
వేదనగానే-మా వలపంతా వేసారునా-

ఏకొరనోమూ నోచుకున్నానో నేనూ
కూలే నిరాశై లైలా బ్రతుకే
ప్రియుడే వగపాలై - మతిమాలెనే
కొనవూర్పుగా - నిలజాలేనా
వగపేతుదగా - యీలైలా - మనునా ॥ప్రేమే॥
నా ఆశయే మాసీ - పోయే
మరువలేను నీదు - చిన్ననాటి బాస
తుది ఏదియైన - నీధ్యానమే లైలా పాట - ॥ప్రేమే॥

**11. లైలా :—**

ఆహా - ఫలియించెగా
ఫలియించేను అహహా ప్రేమలూ - మా ప్రేమలూ
మనసున కలతలు మాసెగా పెనగొన్న
మన ఆనందలత కనువిందుగా పూసెగా - విరబూసెగా
ఇకవంతే లేక మనియేను వలపంతా వాని ధనమూనుగా
అహోహో - ప్రియుని కనుసన్న అనురాగాల నవభోగాలా
మించెదా - లాలించెదా ప్రణయాలూ పండుపువుతోటా
ఎలతోటీ బోటి తొలిపాటలా కులికేపలుకు నవుతానూ
కలలోకాల మురిపించేనూ ॥అహోహో॥



**12. ఖైస్ :—**

పోదువో - ఓ ప్రియతమా! పయనమయే ప్రియతమా!
నను మరచిపోకుమా
కరగునవే తారకలూ మోముదాచె రేరాజూ
రగులునే నామదిలో
ఏదోతీరని బాధా - ప్రియతమా ॥పయన॥
విధిబలీయమని తెలుసూ తెలుసూనాకు నీమనసూ
తనువులు వేరైనా మన మనసొకటేనే ॥ప్రి॥



దూరదేశమేగెదవో పెండ్లికూతురా
కనులనీరు నింపకుమా
సుఖపడుమా నీవైనా ॥ప్రియతమా॥

**13. నృత్యగీతం :—**

అందాలా చిన్నదానా
బంగారూ వన్నెదానా
పిలుపు వినవేలా - ఈ బిగువేలా చెలీ
నాజోలీ - నీకేలా - వగలూ చూపనేలా
చనువులికచాలూ - సాగవు నీ యాటలూ -
చల్లని చూపుల కోపా మానవే
నీదయ నాపైన చూపవే
తేనీయలూరే మాటలు నీదూ తెలుసునులే పోపోరా
వయ్యారీ-మరూనీ కఠారివే మనవి వినవేలా - చేరగరావే చెలీ
నమ్మించీ - నను మోసగించి
నట్టేట ముంచేవో నమ్మవే అల్లాతోడు
నీజోడూ వీడనే - నీ జోడూ వీడనే
బాస తప్పకోయీ నీదాననోయీ
వలపుల మిఠారీ-ఈ బిగువేలా చెలీ ॥అం॥

**14. జరీనా :—**

ఏలపగాయె - ప్రభో - మనకూ - ఇటులేలపగాయే
జాలీ కనవేలో - నాపైనా - నేరాలేమో
విషమాయె ప్రేమా మసియాయె మనసే
వ్యసనమె ఫలమ్మాయే ఆరీపోయేగా - నా - ఆశాజ్యోతి
కనితీరెన నాపై - ప్రభో - నీకూ
మసలిపోవు నా॥ రక్తాశ్రువులా రాయేనా - నీమది రాయేనా
మనసేలేని - పైమోహాలేనా ॥ఏ॥



(6)

## 15. లైలా-ఖైస్ :—

లై॥ జాబిలీ - జాబిలీ - ఓజాబిలీ
చెలునిగని - నిజమిదని - తెలుపుమ - ఓజాబిలీ
నిరతమనీ - తలచినా - ప్రేమసుధా వాహినీ
ఎండమావులాయెననీ । చెలినిగనీ - నిజమిదనీ॥

ఖై॥ జతవిడనీ - జంటగా
మెలగితిమే - ఓనాడూ ఆ తలపే ఈనాడూ
మిగిలెననీ - చెలినిగనీ - తెలుపుమ - ఓజాబిలీ

లై॥ లోకము దైవము ఏకమైపోయే
మాకు ఎడబాటులైనా మా ప్రేమా మాయునా
మబ్బులెన్ని ఏకమైనా నీకాంతి మాశజాలేనా

ఖై॥ ఏదారి లేదాయె నాకీ జగానా
ఆశ తారాపథానా కనగలనా లైలను
కన్నులార ఒక్కసారీ నశియింతునో వేసారీ॥

## 16. లైలా-ఖైస్ :—

(7)

చేరరారో - శాంతిమయమీ సీమా
ఈ దివ్యసీమా-సదానందమే విహారం రారో - రారో ॥

ఆశతీరా - జీవితములో - కలలూ
ఈ సీమలోనా - ప్రమోదమ్ములై ఫలించే
దివ్యప్రేమధామం - యిదేగా శాశ్వతానురాగం ॥

సొక్కి మెరసే - చుక్కకన్నెల ప్రేమగీతికలో
జోడు కలసీ - మేళవించీ లీనమైపోదామ
దివ్యప్రేమధామం - యిదేగా శాశ్వతానురాగం॥

కొరుకమ్మే వేదనలకూ ఎడమై - ఏ
కీడుదరియని జాడా - నీడలై పోదామా
దివ్యప్రేమధామం - ఇదేగా శాశ్వతానురాగం ॥
ఆశతీరా జీవితములో కలలూ
యీ సీమలోనా ప్రమోదమ్ములై ఫలించే
దివ్యప్రేమధామం - ఇదేగా శాశ్వతానురాగం॥

## 17. జోరా :—

అనగనగా ఓ ఖాను; ఆ ఖానుకో జనానా
ఆ జనానాలో తొంబైతొమ్మిదిమంది
బేగాలూ - రాగాలు
హమేషాగానా పీనా బజానా: వినా -
సరదా తీరని సరదార్ నూరో నిఖాకు తయ్యారు
అందని ఆకాశంలో ఓచందమామ కావాలి
కనమంటే — కళ్లున్న కబోది!, వినమంటే-చెవిటి!
కళ్లా మనసూగల ఏపిల్లది
రమ్మంటుందమ్మా ఆ తిమ్మన్ననూ ?
అమావాస్య అర్ధరాత్రిలో, మస్తు మస్తుగా ముస్తాబై
కొమ్మో బొమ్మో తెలియని చీకట్లో
ఓ చిన్నదాన్ని చూచి, చెయి చాచి
ఓ! చంద్రరేఖా భూతలరంభా
అపూర్వసుందరీ ప్రేమజ్యోతీ
మన వాలకించి - పాలించే
మోమైనా నాకు చూపించే
అని ముసుగు తీశాడు; అంతకంటే చక్కందా
యింతుల మేల్బంతీ; మెల్లకన్నూ, సొట్టమూతీ
పిల్లను చూశాడు-గుభేల్ గుభేల్ మని గుండెల్లో
సైతాన్, సైతాన్ అంటూ
ఖాను ఒళ్ళెరుగని దౌడు !



# నిర్మాతలు

| | | |
|---|---|---|
| నిర్మాతలు: | .... | భరణీ పిక్చర్సు, మద్రాసు |
| దర్శకత్వము, కూర్పు: | .... | రామక్రిష్ణ |
| ఛాయాగ్రహణ దర్శకుడు: | .... | బి. యస్. రంగా |
| శబ్దగ్రహణ దర్శకుడు: | .... | వి. శ్రీనివాస రాఘవన్ |
| రచన: | .... | సముద్రాల రాఘవాచార్య |
| సంగీత దర్శకుడు: | .... | సి. ఆర్. సుబ్బరామన్ |
| నృత్య దర్శకుడు: | .... | వేదాంతం రాఘవయ్య |
| అలంకరణ: | .... | హరిపాదచంద్ర - మంగయ్య |
| శిల్పము: | .... | గొడగాంకరు |
| | | K. నాగేశ్వరరావు |

స్టుడియో: వాహినీస్టుడియోస్
స్టార్ కంబైన్సు



THE B. N. K. PRESS. MADRAS I.